


# నన్ను క్షమించు

కె. రామలక్ష్మి

ఇంకెందుకు దాచుకోవడం? అనదలచుకున్నది అనేసి మరి వెళ్ళిపోతాను. అనుకుంది. ఇంకెందుకు దాచుకోవడం ఈ గుండెకోత పైకి చెప్పేస్తేనే తీరిపోతుంది" అనుకుంది.

ఆ అనదల్చుకొన్న వాటి జాబితా చిన్నదేం కాదు "ఇంకోటి" అంటూ హాల్లోకి వచ్చింది. "ఆ రోజు పార్టీలో నేనేం గమనించలేదనుకున్నావా? అందరిముందూ నా పరువు తీశావు. తలెత్తుకోలేకపోయాను .. ఆ కళ్యాణి వెనక వెనకనే తిరగడం ఎవరూ గమనించలేదనుకోకు" అంది-ముఖంమీద పడుతున్న జుట్టు విశాల విసురుతో వెనక్కి నెట్టివేస్తూ.

ఇదేం కొత్తకాదు దెబ్బలాడుకోవడం. ఎన్నోసార్లు అయింది. కాని దాని తీవ్రత పాతవాటికి లేనివిపించింది అనూరాధకి. "ఇదే ఇక ఆఖరుది కూడా లే" అనుకుంది.

కళ్ళవెంట ధారాపాతంగా నీళ్ళు కారిపోతున్నాయి. చిన్న పిల్లకుమల్లే మణికట్టుతో వాటిని తుడుచుకుంటూ, పెట్టె సర్దుకుంటూ "ఇక క్షణం ఇక్కడ ఉండను" అనుకుంది అనూరాధ. పెట్టె సదరడం అడపా దడపా ఆపి అనవలసినదేదైనా తోస్తే హాల్లోకి వెళ్ళి అనేసి మరీ వస్తూంది.

అప్పటిదాకా ముఖానికి అడ్డం పెట్టుకున్న పేపరు ఒక్క విసురున పక్కకి పారేశాడు భాస్కరం. అంత ఉదుటునా లేచి నిలబడ్డాడు. రాధ ముఖం మీదికి చూపుడువేలు చూపిస్తూ అతి గర్వంగా హెచ్చరించాడు. అదిగో అది కూడా మరొక సంగతి నువ్వు తెలుసుకో. నా చొక్కాకి బొత్తాలైనా ఉన్నాయా లేదా కూడా చూడని పెళ్ళాం ఎందుకు నాకు? బొత్తాయి వేలాడుతూంటే సూదీ దారం కోసం వెతుకుతూంది కళ్యాణి ఆమె నెందుకాడిపోసుకుంటావు? నీ ధర్మమా అంటూ బొత్తాలు ఎప్పుడు

# నన్ను క్షమించు

దారాన్ని పట్టుకు వేలాడుతాయో అనలుంటాయో ఉండవో తెలియని కర్మ పట్టింది నాకు.

"నన్నెందుకు చేసుకున్నావు? నీ చొక్కా బొత్తాలు కుట్టడానికి అయితే ఏ టైలర్నో పెళ్లాడ వలసింది."

భాస్కరం కోపంతో ఊగిపోతూ ఇటూ అటూ తిరుగుతున్నాడు బోనులో పులిలాగ "ఈసారి అంతే చేస్తాలే" అన్నాడు కాలికి అడ్డం వచ్చిన పేపరుని ఒక్క తన్ను తంతూ "తప్పకుండా అంతే చేస్తాను...నేను క్లినిక్ వెళ్లేలోగా కనీసం నా టిఫినేనా సిద్ధం చేసేదాన్ని చేసుకుంటాను. నా డబ్బు అడ్డమైన చెత్తాకీ తగలెట్టని దాన్ని చేసుకుంటాను...ఫాషనంటూ వీలా తోక బ్యాగులు తగుల్చుకుని నా పరువు తీయని దాన్ని చేసుకుంటాను తెలుసుకో రాధా ఏ హోటలుకెళ్ళినా ఆ బ్యాగుతో ఏ కప్పో ఏ గ్లాసో పక్కవాడి కళ్ళజోడో తిరగతోసి నా పరువు తీయని దాన్ని చేసుకుంటాను. తెలిసిందా?" అరిచాడు భాస్కరం.

నడుస్తున్నదల్లా దిక్కు తోచని గుమ్మంలో నిలబడిపోయింది అనూరాధ. ఈ పూట తెల్లారి తొలిసారిగా నోట మాటరాక నిలబడిపోయింది. నా బ్యాగు! ఎంతో అందంగా ఉందని అందరూ ముచ్చటపడిచూసే నా హాండ్ బ్యాగు! భాస్కరం నిజంగానే అంటున్నాడా? అని ఓ క్షణం అనుమానంకూడా వేసింది అనూరాధకి. ప్రత్యేకించి పార్టీలకి వెళ్లినా విందులకి వెళ్లినా తను ఎంతో గర్వంగా తీసుకువెళ్లే చేతి సంచినా భాస్కరం వేళాకోళం చేస్తుంటే!

భాస్కరం మారు మాట లేకుండా బట్టలు వేసుకుంటున్నాడు. "వెధవ బ్యాగులూ. వెర్రి ఫాషనులూ అయినా పిన్నని ప్రయోజనం ఏమిటి. నాకు కూడా ఇవ్వని విలువ జడ పదార్థాలకిచ్చే నిన్ను ఏమని ప్రయోజనం మున్న..."

"ఏం చెయ్యమంటావు? నీకంటె ఆ జడపదార్థాలేనయం. నన్నో మనిషిగా చూస్తున్నాయి" అనేసి వెళ్లిపోయి పెట్టెముందు కూర్చుంది మళ్లీ పెట్టె సర్దింది. స్నానంచేసి బట్టలు వేసుకుని పెంకడిని కేకేసింది ఓ టాక్సీ తెమ్మని. గుండెలో బరువుగా లేదుగాని ఖాళీ మిగిలింది. "విడిపోదామంటే ఇలాగే ఉంటుంది. కాబోలు" అనుకుంది. "పోనీలే నన్నూ చెత్త వస్తువులని యింక చూడక్కర లేదు భాస్కరం" అనుకుంది.

హాల్లోకి వచ్చేసరికి భాస్కరం యింకా అక్కడే ఉన్నాడు. కిటికీలోంచి కిందికి చూస్తున్నాడు. రాధా మనోహరం బోగన్ విలియాతో పోటీపడి పూసింది. చేతులు పాంటు జేబుల్లో దూరి ఉన్నాయి. ఏదో దీర్ఘంగా చూస్తున్నాడు భాస్కరం. చిన్న పెట్టె చేత్తో పట్టుకుని హాల్లోకి వచ్చిన అనూరాధని ఆశ్చర్యంగా చూస్తూ "ఎక్కడికి వెడుతున్నావని నీ ఉద్దేశం?" అడిగాడు.

"నేల టూరు వెడుతున్నాను, అన్నపూర్ణ దగ్గరకి పండగ వెళ్ళేదాకా అక్కడే ఉంటాను. తరువాత ఎవరి దారి వారిది'' అంది రాధ.

భాస్కరం ముఖ కవళికలు మారలేదు. భావ సుఖంలోకి చూస్తూ ఊరుకున్నాడు.

"నే వెళ్లివస్తాను. వెంకాయి టాక్సీ తెచ్చాడు ...తో ఏం అనుభవించానని నిన్ను పట్టుకు వేళ్ళాడాలి?" అంది మెట్లకేసి నడుస్తూ.

"పోనీలే రాధా ఈ రెండేళ్లేనా ఎలాగ భరించావు" అంటూండగానే హాల్లో కొంకెకి వేలాడుతున్న రాధ ప్రియమైన చేతిసంచి భాస్కరం కళ్లపడింది. చిన్న చిరునవ్వు అతని ముఖంపై వెలిగింది. "ఇదిగో మరచిపోయావు చూశావా" దాని తెచ్చి అప్యాయంగా అందించాడు భార్యకి.

"థ్యాంక్యూ'' అంది రాధ.

"ఫరవా లేదులే" అన్నాడు భాస్కరం.

మెట్లుదిగి వెళ్లిపోయింది రాధ. టాక్సీ తలుపు ధభీమని పడ్డంవిని ఉలిక్కిపడ్డాడు భాస్కరం. అలాగే కిటికీలోంచి కన్నుల పండుగ చేస్తున్న పువ్వులకేసి చూస్తూ ఆలోచనలో పడ్డాడు....

అన్నపూర్ణ నా ... అర్థం చేసుకుంటుందో అంటూ గూడూరికి టిక్కట్టు కొని రై



నా వెనక ఎవరోను నడిసినట్టుంటాది-

చిత్రం: విజయానంద, హైదరాబాదు



అజంతా నకలు   చిత్రం: వి. కామేశ్వరరావు, విజయవాడ

# నన్ను క్షమించు

లెక్కింది అనూరాధ... చిన్నచిన్న దెబ్బలాట లేగా పెనుతుపాను అయ్యేది. పెళ్ళే చేసుకోని అన్నపూర్ణ ఆ మాత్రం అర్థం చేసుకోదా... అనుకొంది. భాస్కరంతో పంచుకున్న రెండేళ్ల ఆనందం సౌఖ్యం జ్ఞాపకానికి రాకపోయినా అతనితో పెట్టుకున్న ప్రతి పేచీ దెబ్బలాటా గుర్తుకి వచ్చి బాధపెట్టాయి, అనూరాధని. "ఇన్నాళ్ళు ఎలా చేవవచ్చినది ఉన్నాను: తన ఓర్పుకి తానే ఆశ్చర్యపడుతూ కూర్చుంది రైల్లో రైల్లో తనచుట్టూ ఉన్నవాళ్ళేం చేస్తున్నారో ఏం మాట్లాడుకుంటున్నారో పట్టించుకునే మూడ్ లో లేదు అనూరాధ.

అలా ఆలోచనలతో సతమతమవుతూనే గూడూరులో రైలుదిగి బండి మాట్లాడుకుంది. వేటూరికి బండి ఓ ముప్పావు గంటలో అన్నపూర్ణ యింటి ముందుకి వచ్చి ఆగింది.

"అరె నువ్వేలా వచ్చేవే రాధా" అంటూ ఆశ్చర్యపడి గుమ్మంలో నిలబడిన స్నేహితురాలిని కౌగిలించుకున్నంత పని చేసింది అన్నపూర్ణ. "మీ ఆయన ఎలా ఉన్నాడు' పోనీ అతన్ని వెంట పెట్టుకుని రాలేకపోయావా: పండగ పరదాగా యిక్కడే చేసుకుందుం కదా" అంటూ లోపలికి దారితీసింది అన్నపూర్ణ మొదటే అసలు సంగతి బయటపెట్టడం మంచిదనుకుంది. అనురాధ.

"నేనూ భాస్కరం విడిపోదామనే నిర్ణయించుకున్నామే పూర్ణా" అంది.

అన్నపూర్ణకి ఏమనాలో తోచలేదు. కాని స్నేహితురాలి ముఖంలోకి చూసింది.

"ఏం అంత హఠాత్తుగా అలాటి నిర్ణయం చేసుకున్నావు:" అంది.

"ఈమధ్య చీటికీ మాటికీ దెబ్బలాటలే. పెళ్లి చేసుకోకుండా నువ్వెంత హాయిగా ఉన్నావో నాకిప్పుడు అర్థం అవుతోంది" అంది అనురాధ.

గదిలో పూర్ణ మంచంమీద పడుకోవాల్సింది. నిట్టూరుస్తూ. అనూరాధ పక్కనే వచ్చికూచుంది అన్నపూర్ణ.

"అప్పుడప్పుడు నాకూ అనిపిస్తూ ఉంటుంది యింట్లో ఓ మగదిక్కుంటే ధైర్యంగా ఉంటుందని. తెలుసా రాధా ఎంతో హాయిగా విశ్రాంతిగా ఉన్నాను. నీకెందుకాబెడద:" అంది రాధ.

"నిజమే. అంతా ఒకటే విశ్రాంతి. నిను గమనించదా స్నేహితురాలు నిట్టూర్చిందా అన్న అనుమానం వేసింది అనూరాధకి. లేచికూర్చుని అన్నపూర్ణ ముఖంలోకి చూసింది.

"ఉన్నన్నాళ్లూ హాయిగా ఉండురాధా నాయిల్లు నీయిల్లే ఇంకా పోస్టులో వండక్కి నేను కానుక పంపుదాం అనుకుంటున్నాను. ఆ బెడద తప్పిందావు" అంటూ లేచివంటింట్లోకి నడిచింది అన్నపూర్ణ.

"నేను భాస్కరం కోసం ఓటి కొన్నాను: కాని యిప్పుడింకెందుకు:" అంది రాధ.

"పోనీ ఓ కార్డు రాసి పడేయి. ఎక్కడ దాదావో" అది అన్నపూర్ణ వస్తూన్న నవ్వుని ఆపుకొంటూ.

"నీకు నవ్వుతాలుగా ఉందికదూ: నేను భాస్కరాన్ని వదిలేస్తానంటే నమ్మలేకుండా ఉన్నావు కదూ నువ్వే చూస్తావులే ... అంది రాధ.' నాకిక్కడ ఉంటే యింట్లో ఉన్నట్టే ఉంది. హాయిగా అంది.

"ఇల్లు అనిపించాలంటే అందులో ఒక్కరికి మించి ఉండాలే చిట్టితల్లీ ...నువ్వు వచ్చావుకదూ అందుకే ఇది యిల్లులాగా ఉంది" అంది వంటి టిలోంచే. అన్నపూర్ణ.

"నువ్వలా మాట్లాడినంత మాత్రాన నేను మనసు మార్చుకుంటాననుకోకు... ఏం నా కేం లోటు. పెళ్ళిచేసుకో లేదన్నమాటేగాని హాయిగా వున్నావు: అంటూ లేచి వంటింటిలోకి వెళ్ళింది అనురాధ.

"నువ్వలా అనుకోకురాధా. ఒకప్పుడు నేనూ పెళ్లిచేసుకుందామనే అనుకున్నాను. అతను డాక్టరు" అంది అన్నపూర్ణ. "ప్రాక్టీసు మొదలు పెట్టగానే పెళ్లి చేసుకుందాం అనుకున్నాం. అప్పుడు చెప్పాడు. తను తను పల్లెటూళ్లో గాని ప్రాక్టీసు చెయ్యనని. నేనలా పల్లెల్లో మగ్గిపోలేనని నేనూ పంతం పట్టాను. కాలం గడిచిపోయింది... అతగాడు పల్లెలో ప్రాక్టీసు ప్రారంభించాడు. నాకు ఉత్తరాలు రాస్తూ వచ్చాడు. నేనూ రాస్తూవచ్చాను...అక్కడికి రానని చివరికి ఒక రోజు ఒక ఉత్తరంవచ్చింది. దాంట్లో ఒక రైలుటిక్కట్టుకూడా ఉంది. "ఈ టిక్కెట్టుతో రైలెక్కి నా దగ్గిరకి రా. లేకుంటే నన్ను మరిచిపో" అంటూ క్లుప్తంగా రాశాడు... అప్పుడే అనుకున్నాను. నన్ను కాపించడానికిత దెవరని: ఏ మగవాడూ నన్ను కాసించలేడు. అని...

కళ్లు విప్పార్చి అన్నపూర్ణ చెప్పినదంతా వింది రాధ "ఇకమళ్ళీ అతను రాయనేలేదా:" ఆత్రంగా అడిగింది. "లేదు" అంది క్లుప్తంగా.

"నువ్వెందుకు బాధపడాలా: లేదు కదూ. నీకేం: ఎంతో హాపీగా ఉన్నావు" అంది అనూరాధ...తన మాటలు తనకే కృత్రిమంగా తోచాయి. అనూరాధకి అన్నపూర్ణ బదులు చెప్పలేదు...

రేపు పండగ.

ఎంతో ఉత్సాహంగా ఉండవలసిన వాతా

వరణంలో ఏదో వెలితి. అనూరాధ అన్నపూర్ణ కలిసి ఇల్లంతా శుభ్రం చేశారు అలసి అలసి నిద్రపోవాలని అర్ధరాత్రిదాకా చదివింది అనూరాధ. ఎంత వద్దనుకున్నా భాస్కరం జ్ఞాపకానికి వస్తూనే ఉన్నాడు. ఏం చేస్తున్నాడో? తన దగ్గర లేనందుకు బాధపడుతున్నాడా? అని ఆలోచించకుండా ఉండలేకపోయింది. కాని హృదయం ద్రవీభూతం కాకుండా గుండెల్లో ఆశ్చర్యమూ కోపమూ కలిసి కవచంగా పని చేస్తున్నాయి

పండగనాటి ఉదయం స్నేహితురాళ్ళిద్దరూ వంటయింటిలో ఉండిపోయారు. కాని ఎవరి ఆలోచనలు వాళ్ళవే. ఉత్తరం రాయడం మానేసిన డాక్టరుని తలుచుకుంటోందా పూర్ణ? అనుకుంది అనూరాధ. 'మరి పట్నం వదిలి రాని పూర్ణ ఈ వేళ ఊళ్ళోకి ఎలా వచ్చి పడింది. అడగాలి" అనుకుంది.

ఎవరో ఏదో తలుపు తట్టారు. అన్నపూర్ణ చేస్తున్న పని ఆపి వెళ్ళింది తలుపు తీయడానికి విప్పారిన ముఖంతో భాస్కరాన్ని వెంట పెట్టుకుని వచ్చింది "ఎవరొచ్చారో చూశావా రాధ" అంటూ.

భాస్కరం రాధకేసి చూశాడు. నెమ్మదిగా విరిసిన నవ్వుతో అతని కళ్ళు మెరిశాయి. "హల్లో" అన్నాడు నాందిగా.

చేస్తున్న పని ఆపి చేతులు తుడుచుకుంది అనూరాధ. పండగరోజు వస్తే వేలు అన్నా మరిచిపోయి కౌగిలిలో వాల్తా ననుకున్నాడు. కాబోలు" అనుకుందేగాని పైకి ఒక్క మాట కూడా అనలేదు. 'ఎందుకొచ్చావు?' అంది. ఆ కంఠస్వరంలో మధురిమ లేదు. "నాకు పెరట్లో పని ఉంది." అంటూ ఇద్దరినీ వదిలి లోపలికి జారుకోవాలని చూసింది అన్నపూర్ణ.

"నువ్వుండు పూర్ణా. భాస్కరం ఇప్పుడే వెళ్ళిపోతాడు. అంది రాధ.

భాస్కరం నవ్వుతూ రేగిన తన క్రాపు సవరించుకున్నాడు. అన్నపూర్ణ ఆగకుండా పెరట్లోకి వెళ్ళిపోయింది.

రాధ దగ్గరకి నడిచి రెండు చేతులూ ఆమె భుజాలమీద వేశాడు భాస్కరం.

"నన్ను ముట్టుకోకపోతే బాగుండును" అనుకుంది రాధ. రాధ ముఖంలోకి చూస్తూ "నేనెవర్నో తెలుసా? నిన్ను పెళ్ళాడిన పెద్దమనిషిని... నిన్ను ప్రేమించలేననుకున్నా అది నావల్ల సాధ్యం అయే పనే ననుకున్నావా రాధా నిన్నెలా పోనిస్తాననుకున్నావు. అనవసరంగా దెబ్బలాడుకున్నాం మనం. అనకూడని వెన్నో అనేశాను. నిన్ను ప్రేమించకుండా వుండలేను రాధా క్షమించు అంటున్నానుగా, ఒయామ్ సారి రాధా" దగ్గరకి తీసుకోబోయాడు భాస్కరం.

"నువ్వన్న మాటలు నేనెన్నటికి మరిచిపోను" అంది అనూరాధ. అతని చేతుల్లోంచి విడిపించుకొంటూ. భాస్కరానికి బ్యాగు జ్ఞాపకానికి వచ్చి నవ్వు వచ్చింది. "నీ బ్యాగుకూడా తెచ్చుకునే వచ్చేయి భరిస్తా నంటున్నానుగా" అన్నాడు నగం వేళాకోళంగా.

అలా అనడమే తప్పయింది.

రాధ బిగుసుకు పోయింది. కళ్ళవెంట నిప్పులు చెరగాలని చూసినా కింద పెదవి వణుకుతోంది.

"అది అసంభవం" అంది లేని గాంభీర్యాన్ని తెచ్చిపెట్టుకుని. అదిరిపడ్డాడు భాస్కరం ఆమె భుజాలమీద నుంచి చేతులు తీసేసి దూరంగా జరిగి కిటికీకి జేరబడ్డాడు. "నిజంగానే అంటున్నావా రాధా? అలాంటి చిలిపి విషయాలని ఆధారంగా చేసుకుని నన్ను కాదంటున్నావా? నమ్మలేకుండా ఉన్నాను... అయినా క్షమించు అంటున్నానుగా నువ్వు అనేసేయి. ఇంకేం ఇక ఆ సంగతే మరిచిపోదాం అన్నాడు భాస్కరం.

రాధ కదలలేదు భాస్కరం తన కళ్ళని తనే నమ్మలేకపోయాడు. అప్పటికి కాని రాధ నిజంగానే అంటున్నదన్నది అవగాహన కాలేదతనికి

"నన్ను వెళ్ళిపొమ్మంటావా?"

"వెళ్ళు అని తిరిగి చేస్తున్న పనిలో తల దూర్చింది రాధ. అప్పటికి కాని అన్నపూర్ణకి కూడ అర్థం కాలేదు. రాధ నిజంగానే భాస్కరానికి దూరంగా పోవాలని చూస్తోందని.

భాస్కరం వచ్చినట్టే వెళ్ళిపోయేదాకా మాట్లాడలేదు రాధ. తరవాత అంది "ఇక పనంతా అయిపోయినట్టేగా" అని.

పండగ భోజనం నిశ్శబ్దంలో ముగించారు. "నీ బహుమతి సాయంత్రం యిస్తాను రాధ" అంది అన్నపూర్ణ.

"ఇప్పుడే మూడు దాటుతోందిగా. యింకా సాయంత్రం ఏమిటి? యిప్పుడే యిచ్చేయి అంది రాధ

"లేదు. నాకు కొంచెం వ్యవధి కావాలి. అంటూ నవ్వుకోవాల్సింది అన్నపూర్ణ.

ఇదేమిటి? అన్నపూర్ణకూడా భాస్కరంలాగే వింతగా చూస్తోంది నాకేసి, అనుకుని ఆ ఆలోచనలనుండి మనస్సు విదిలించి మళ్ళించుకుంది అనూరాధ.

దీపాలు పెట్టారు?

చిన్న పెట్టెని అనూరాధ చేతిలో పెట్టింది అన్నపూర్ణ. "నువ్వు నన్నో ప్రశ్న అడిగావు. నువ్వు బాధపడ్డావా? అని దానికి సమాధానం అందులో ఉంది. తీసి చూడు" అంది విషాదంగా నవ్వుతూ.

రాధ కిదంతా వింతగా తోచింది. ఆత్రంగా పెట్టె తెరచింది. పైనున్న కాగితం తొలగించింది. పాతపడిపోయిన రైలు టిక్కెట్టు? వెనక తిప్పితే అది పందొమ్మిది వందల ఏభై ఏడు నాటిది? దాన్ని చేతిలో యిటూ అటూ తిప్పింది. ఏమనాలో తోచలేదు రాధకి.

"నువ్వు బాధపడావా అన పూర్ణ? నువ్వు సంతోషంగా లేవా? అంటూ స్నేహితురాలిని దగ్గరకి తీసుకుంది. అనూరాధ కళ్ళు వర్షించని మేఘాలలా బరువెక్కాయి.

"ఒక్కసారి క్షమించు అని యిప్పుడే అనే వరకూ తెలియలేదు రాధ. నే చెప్పిన మాటలు వినకుంటే నీలో నువ్వే శాంతం ఆ మాట అనుకుంటూ గడపవలసి రావచ్చు. అంది అన్నపూర్ణ రాధ తలమీద చేయివేస్తూ.

రాధ దుఃఖాన్ని ఆపుకోలేకపోయింది అన్నపూర్ణ ఒడిలో ముఖం దాచుకుని ఏడిచింది.

"మరి పట్నం వదిలేసి నువ్వీ వూరెందుకొచ్చావు?" ఏడుస్తూనే అడిగింది?

"అమెరికా వెళ్ళిన డాక్టర్ ఎప్పటికేనా తిరిగి వస్తే నేనిక్కడ ఉన్నానని తెలియడం కోసం రాధ. ఊళ్ళో మీ తండ్రి ప్రాక్టీసు అందుకోడానికి ఎప్పటికేనా తిరిగి రాకపోతాడా? అని" నిర్లిప్తంగా అంది అన్నపూర్ణ పట్నం వదిలి నువ్వు విరాగిణిలా ఎదురుచూస్తూ ఈ ఊళ్లో స్థిరపడావా పిచ్చి?" అన్నపూర్ణని తన గుండెల కదుముకొంది రాధ.

రాత్రి తొమ్మిది గంటల బండికి తిరుగు ప్రయాణం అయింది రాధ. "నువ్విచ్చిన బహుమతి యీ జన్మలో మరిచిపోను పూర్ణ. నేను నీకో బహుమతి అట్టిపెట్టిశాను. తీసుకో అంటూ రైలెక్కింది. పూర్ణ తృప్తిగా నిట్టూర్చింది. తన ముద్దుల హేండ్ బ్యాగు పూర్ణకి వదలి వస్తున్నందుకు మనసు తేలిక పడ్డట్టు ఫీలయింది అనూరాధ. ఇంటికి వెళ్ళగానే చెప్పేస్తాను. "నన్ను క్షమించు భాస్కరం" అని వెయ్యి సార్లైనా అనుకుని ఆనందంగా కంటతడి పెట్టింది అనూరాధ. రైల్లో తన సీటులో సర్దుకొచ్చింది.

రైల్లో రాధ పక్కనే కూర్చున్న పెద్దముత్తయిదువొకామె "ఈ కాలం పిల్లలు ఏం చోద్యాలో పోతారో కదా!" అనుకుంది. ఆనందంగా ఉన్న అనూరాధ కంటనీరు చూసి?

